


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# జనం ముచ్చట

మంగళవారం, సెప్టెంబర్ 08, 2026 తెలంగాణ పేజీలు : 4



అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ నేతల అరెస్టుపై....

## సత్తుపల్లిలో గర్జించిన...

# గులాబీ దండు

### సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ

### ప్రశ్నించే గొంతును అణచివేయడం సరికాదు: సండ్ర

**సత్తుపల్లి, సెప్టెంబర్ 7 (జనం ముచ్చట):** తెలంగాణ అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజా ప్రతినిధుల పట్ల పోలీసులు వ్యవహరిం చిన తీరును నిరసిస్తూ సత్తుపల్లి పట్టణంలో బీఆర్ ఎస్ శ్రేణులు భారీ ఆందోళన చేపట్టాయి. మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో ఆదివారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు.

సత్తుపల్లి, జీవీ మాల్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు సాగిన ఈ ర్యాలీలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. నల్ల కండువాలు, నల్ల జెండాలు ప్రదర్శిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను అడ్డుకోవడం, పలువురు నేతలను అదుపులోకి తీసుకోవడాన్ని నిరసిస్తూ గులాబీ శ్రేణులు తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశాయి.

2 లో..

**కూసుమంచి, సెప్టెంబర్ 7 (జనం ముచ్చట):** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న అణచివేత ధోరణికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు మరోసారి తమ నిరసన గళాన్ని వినిపించాయి. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యేందుకు వెలుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు బలవంతంగా అడ్డుకోవడం, అరెస్టులకు పాల్పడటాన్ని నిరసిస్తూ పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కూసుమంచి మండల కేంద్రంలోని చౌరస్తాలో భారీ ధర్నా నిర్వహించారు.





మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ..

## కాంగ్రెస్ నిరంకుశ పాలనపై గర్జించిన..

# బీఆర్ఎస్ శ్రేణులు

### కూసుమంచి చౌరస్తాలో పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ధర్నా

2 లో..

(మొదటి పేజీ తరువాయి)

**ప్రశ్నించే గొంతును అణచివేయడం సరికాదు: సండ్ర**

ఈ సందర్భంగా సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ప్రతిపక్షాల హక్కు మాత్రమే కాకుండా బాధ్యత కూడా అని అన్నారు. అసెంబ్లీకి నల్ల టీషర్టులు ధరించి వెళ్లిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను పోలీసులు అడ్డుకోవడం, పలువురు నేతలను అదుపులోకి తీసుకోవడం దురదృష్టకరమని ఆయన విమర్శించారు. ప్రజల తరఫున ప్రశ్నించే ప్రతిపక్ష గొంతుకలను అణచివేసే ప్రయత్నాలు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. మహిళా ఎమ్మెల్యేల పట్ల కూడా పోలీసులు వ్యవహరించిన తీరుపై బీఆర్ఎస్ నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ ముఖ్య నాయకులు కేటీఆర్, హరీశ్‌రావు తదితరులను పోలీసులు అదుపులోకి తీసుకున్న ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని సండ్ర వెంకట వీరయ్య పేర్కొన్నారు. ఈ ఘటనకు నిరసనగా బీఆర్ఎస్ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చిందని తెలిపారు.

**పార్లమెంట్‌లో ఒక న్యాయం... అసెంబ్లీలో మరో న్యాయమా?**

"పార్లమెంట్‌లో నల్ల దుస్తులు ధరించి నిరసన తెలిపే హక్కు ప్రజాప్రతినిధులకు ఉన్నప్పుడు, తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు అదే హక్కు ఎందుకు ఉండకూడదు?" అని సండ్ర వెంకట వీరయ్య ప్రశ్నించారు. ప్రజా సమస్యలను అసెంబ్లీ వేదికగా ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం ప్రతిపక్షాల ప్రధాన బాధ్యత అని అన్నారు. అయితే, సమస్యలను

# సత్తుపల్లిలో గర్జించిన...

# గులాబీ దండు




ప్రశ్నించేందుకు ప్రయత్నిస్తున్న ప్రతిపక్ష ప్రజాప్రతినిధులను అడ్డుకోవడం, అరెస్టులకు పాల్పడడం సరైన పద్ధతి కాదని విమర్శించారు....

**కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై నిలదీత...**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్న నేపథ్యంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ప్రజల్లో అనేక ప్రశ్నలు ఉన్నాయని సండ్ర వెంకట వీరయ్య అన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు, 13 డిక్లరేషన్లు, 420 హామీల అమలుపై ప్రభుత్వం ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, యువతకు ఉద్యోగాల కల్పన, నిరుద్యోగ భృతి, మెగా డీఎస్సీ నిర్వహణ, జాబ్ క్యాలెండర్ అమలు, విద్యార్థులకు స్కూటర్ల పంపిణీ, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద తులం బంగారం, అర్హులైన నిరుపేదలకు ఇళ్ల నిర్మాణం వంటి ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరిస్తే బీఆర్ఎస్ ప్రజల పక్షాన మరింత ఉద్ధృతంగా పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

**గ్రామస్థాయి వరకు ప్రజల పక్షాన పోరాటం....**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పోరాటం ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగదని సండ్ర వెంకట వీరయ్య స్పష్టం చేశారు. అసెంబ్లీ నుంచి గ్రామస్థాయి వరకు ప్రజల గొంతుకగా గులాబీ జెండా నిరంతరం పోరాడుతుందని అన్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించడంపై దృష్టి సారించాలని, ప్రశ్నించే వారిపై ఆంక్షలు విధించడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే ప్రయత్నాలు చేయవద్దని ఆయన సూచించారు. అనంతరం సత్తుపల్లి నియోజకవర్గంలోని ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను సేకరించిన సండ్ర వెంకట వీరయ్య, వాటిని ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత అధికారులకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులు, యువజన విభాగం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కాంగ్రెస్ నిరంకుశ పాలనపై గర్జించిన..

# బీఆర్ఎస్ శ్రేణులు

(మొదటి పేజీ తరువాయి)

ఈ నిరసన కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను అసెంబ్లీకి వెళ్లకుండా అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు....

**ప్రజాస్వామ్యంపై ప్రత్యక్ష దాడి...**

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రతిపక్ష ప్రజాప్రతినిధులకు అసెంబ్లీలో ప్రజల సమస్యలను ప్రస్తావించే హక్కు ఉందని అన్నారు. అయితే ఆ హక్కును కాలరాస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను బలవంతంగా అడ్డుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని విమర్శించారు.
ప్రజల తరఫున ప్రశ్నించాల్సిన ప్రతిపక్ష నేతలను పోలీసు బలగాలతో నిర్బంధించడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ఏం సాధించాలని చూస్తోందని ప్రశ్నించారు. శాసనసభ అనేది ప్రజా సమస్యలపై చర్చ జరిగే అత్యున్నత వేదిక అని, అలాంటి సభకు ప్రతిపక్ష సభ్యులను వెళ్లకుండా అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికే విరుద్ధమని పేర్కొన్నారు.....

**ప్రతిపక్ష గొంతు నొక్కే ప్రయత్నం...**

ప్రజల సమస్యలు, ప్రభుత్వ వైఫల్యాలు అసెంబ్లీలో చర్చకు వస్తాయనే భయంతోనే కాంగ్రెస్



ప్రభుత్వం ప్రతిపక్ష గొంతును నొక్కేందుకు ప్రయత్నిస్తోందని కందాళ ఉపేందర్ రెడ్డి ఆరోపించారు. అరెస్టులు, నిర్బంధాలు, పోలీసు చర్యలతో బీఆర్ఎస్ నాయకులు మరియు కార్యకర్తలను భయపెట్టాలని చూస్తే అది సాధ్యం కాదని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలులో విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందు ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాన్ని అణచివేయడం ద్వారా నిజాలను దాచిపెట్టాలని ప్రయత్నించడం సరికాదన్నారు....

**పోలీసు వ్యవస్థను రాజకీయ ప్రయోజనాలకు వినియోగించొద్దు...**

పోలీసు వ్యవస్థ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం పనిచేయాలని, రాజకీయ ఒత్తిళ్లకు లోబడి ప్రతిపక్ష నాయకులు, ప్రజాప్రతినిధులపై చర్యలకు పాల్పడటం సరికాదని ఆయన అన్నారు. అధికార పార్టీ నేతల ఒత్తిళ్ల మేరకు వ్యవహరిస్తూ ప్రజాస్వామ్య హక్కులను హరించే ప్రయత్నాలు చేస్తే ప్రజలు గమనిస్తున్నారని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న రౌడీయిజం, పోలీస్ మార్క్ అణచివేత ధోరణి ఎక్కువ కాలం కొనసాగదని కందాళ ఉపేందర్ రెడ్డి హెచ్చరించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు, ప్రజల హక్కుల కోసం బీఆర్ఎస్ పార్టీ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని తెలిపారు. ప్రతిపక్షాన్ని బలవంతంగా అణచివేయవచ్చని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తే అది పొరపాటేనని, రాబోయే రోజుల్లో ప్రజలే ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ప్రజల సమస్యలపై పోరాడే బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎలాంటి బెదిరింపులకు భయపడరని స్పష్టం చేశారు.....

**నినాదాలతో మార్మోగిన కూసుమంచి చౌరస్తా...**

ధర్నా సందర్భంగా కూసుమంచి చౌరస్తా బీఆర్ఎస్ కార్యకర్తల నినాదాలతో మార్మోగిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరిని ఖండిస్తూ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. అసెంబ్లీకి వెళ్లే ప్రజాప్రతినిధులను అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని పేర్కొంటూ, ప్రభుత్వ అణచివేత విధానాలను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన స్థానిక నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ మండలాల నాయకులు, యువజన విభాగం నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసనకు తమ సంఘీభావాన్ని తెలిపారు....

## తనికెళ్లలో ఆలయాల శంకుస్థాపనలో పాల్గొన్న ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి



**కొణిజర్ల, సెప్టెంబర్ 7 (జనం ముచ్చట):**

కొణిజర్ల మండలంలోని తనికెళ్ల గ్రామంలో ప్రఖ్యాత చంద్రమౌళీశ్వర స్వామి, ఆంజనేయస్వామి దేవాలయాల పునర్నిర్మాణానికి సంబంధించిన శంకుస్థాపన మహోత్సవం సోమవారం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి బాలాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు దేవాలయాల చరిత్ర, పునర్నిర్మాణ ప్రణాళికలను ఎంపీకి వివరించారు.
తనికెళ్ల గ్రామంలోని ఈ ప్రఖ్యాత చంద్రమౌళీశ్వర స్వామి, ఆంజనేయ స్వామి దేవాలయాలకు సుమారు 85 సంవత్సరాల చరిత్ర ఉందని ఆలయ పునర్నిర్మాణ కమిటీ బాధ్యులు తెలిపారు. భక్తుల మనోభావాలకు అనుగుణంగా, పురాతన వైభవాన్ని కాపాడుతూ దేవాలయాలను ఆధునిక హంగులతో పునర్నిర్మించేందుకు నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఇందుకోసం సుమారు రూ.3.50 కోట్ల వ్యయంతో ఆలయ నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు వివరించారు.
అనంతరం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ, ఆలయాల అభివృద్ధి, పునర్నిర్మాణ కార్యక్రమాలకు తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలు, భక్తుల భాగస్వామ్యంతో ఆలయ నిర్మాణ పనులను విజయవంతంగా పూర్తి చేయాలని ఆకాంక్షించారు.....
ఎంపీ రఘురాం రెడ్డి హామీపై ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గడల కళావతి, కాంగ్రెస్ నాయకులు ఊకంటి గోపాలరావు, కొప్పుల చంద్రశేఖర్, కోసూరి శ్రీను, ఆలయ పునఃప్రతిష్ఠ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. తనికెళ్ల గ్రామంలో ఎంతో చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఈ దేవాలయాల పునర్నిర్మాణంతో గ్రామానికి మరింత ఆధ్యాత్మిక వైభవం చేకూరుతుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలపై దౌర్జన్యాన్ని ఖండిస్తూ లింగాల కమల్ రాజు ఆధ్వర్యంలో బోనకల్‌లో..

# బీఆర్ఎస్ శ్రేణుల నిరసన

**బోనకల్, సెప్టెంబర్ 7 (జనం ముచ్చట):**

తెలంగాణ అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై కాంగ్రెస్ ప్రభుత్వం దౌర్జన్యానికి పాల్పడిందని ఆరోపిస్తూ బోనకల్ మండలంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో నిర్వహించారు. మధిర నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనపై నిరసన వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నల్లచొక్కాలతో అసెంబ్లీకి హాజరై ప్రజా సమస్యలపై తమ నిరసనను తెలియజేసిన సందర్భంగా చోటుచేసుకున్న పరిణామాలను బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు.....




ఈ సందర్భంగా లింగాల కమల్ రాజు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పార్టీలకు తమ అభిప్రాయాలను వ్యక్తం చేసే హక్కు ఉంటుందని అన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రయత్నించిన ప్రతిపక్ష ప్రజాప్రతినిధులపై పోలీసులు, మార్షల్స్‌తో దౌర్జన్యంగా వ్యవహరించారనే ఆరోపణలు అత్యంత ఆందోళనకరమని పేర్కొన్నారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావుపై భౌతిక దాడులు జరిగాయని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను నిర్బంధించడం, అరెస్టు చేయడం వంటి చర్యలను తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజాప్రతినిధుల పట్ల ప్రభుత్వం వ్యవహరించిన తీరు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని లింగాల కమల్ రాజు విమర్శించారు.....

మాజీ మంత్రి సునీత లక్ష్మారెడ్డి పట్ల అనుచితంగా ప్రవర్తించారనే ఆరోపణలు, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి స్పృహ కోల్పోయే పరిస్థితి ఏర్పడటం, పలువురు ప్రజాప్రతినిధులు గాయపడినట్లు వచ్చిన ఆరోపణలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేటీఆర్, హరీష్ రావు, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించారని ఆరోపిస్తూ లింగాల కమల్ రాజు తీవ్రంగా మండిపడ్డారు. ప్రతిపక్ష నాయకుల గొంతును అణచివేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు....

"ప్రజాస్వామ్యంలో అధికార పక్షంతో పాటు ప్రతిపక్షానికీ సమానమైన హక్కులు ఉంటాయి. ప్రజల తరపున ప్రశ్నించే ప్రజాప్రతినిధులను నిర్బంధించడం ద్వారా వారి గొంతును అణచివేయాలని చూడటం సరికాదు. ప్రభుత్వం తన నిరంకుశ వైఖరిని మార్చుకోవాలి" అని లింగాల కమల్ రాజు డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు, ప్రతిపక్ష నాయకులపై జరుగుతున్నట్లు ఆరోపిస్తున్న దౌర్జన్యాలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించే వరకు తమ పోరాటం ఆగదని తెలిపారు..బోనకల్‌లో నిర్వహించిన ఈ భారీ రాస్తారోకో కారణంగా కొంతసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై జరిగినట్లు ఆరోపిస్తున్న దౌర్జన్యాలకు వ్యతిరేకంగా తమ నిరసనలు మరింత ఉధృతం చేస్తామని నాయకులు స్పష్టం చేశారు.

# లాలాపురంలో సమస్యలపై మున్సిపల్ కమిషనర్ కు బీఆర్ఎస్ నేతల వినతి




**వైరా, సెప్టెంబర్ 7(జనం ముచ్చట):**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు లాలా పురంలో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. లాలా పురం వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న పలు మున్సిపల్ సమస్యలను ఈ సందర్భంగా నాయకులు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా పారిశుధ్య సమస్యలు, దోమల బెడద, రోడ్ల దుస్థితి తదితర సమస్యల కారణంగా స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు.

వార్డులో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగు పరచడంతో పాటు, దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని వారు కోరారు. అలాగే దెబ్బతిన్న రోడ్లను మరమ్మతు చేసి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. స్థానికంగా నెలకొన్న ఇతర మౌలిక వసతుల సమస్యలను కూడా అధికారులు పరిశీ లించి పరిష్కరించాలని కోరారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పారిశు ధ్య కార్యక్రమా లను క్రమం తప్పకుండా నిర్వహించాలని, దోమల నివా రణ కోసం ఫాగింగ్‌తో పాటు అవసరమైన చర్యలు చేపట్టాలని నాయకులు సూచించారు. సమస్యల పరిష్కారంలో ఆలస్యం చేయకుండా మున్సిపల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన మున్సిపల్ కమిషనర్ లాలా పురం వార్డులో నెలకొన్న సమస్యలను పరిశీలించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ నాయకులు కట్టా కృష్ణార్జున రావు, దామా లలిత్ చౌదరి పాల్గొని లాలాపురం వార్డు ప్రజల సమస్య లను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

## 48వ డివిజన్‌లో ఉచితంగా నీటి సరఫరా చేసిన

# మాజీ కార్పొరేటర్ తోట రామారావు



**ఖమ్మం సిటీ (జనం ముచ్చట):**

ఖమ్మం నగరంలోని 48వ డివిజన్ అంబేద్కర్‌నగర్‌లో గత మూడు రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మిషన్ భగీరథ పైప్‌లైన్‌కు మరమ్మతులు చేపట్టడంతో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడినట్లు స్థానికులు తెలిపారు.

నీటి సరఫరా నిలిచిపోయిన నేపథ్యంలో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నప్పటికీ, మున్సిపల్ అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయాన్ని తెలుసుకున్న స్థానిక మాజీ కార్పొరేటర్ తోట రామారావు స్పందించి, అంబేద్కర్‌నగర్ ప్రజలకు ఉచితంగా తాగునీటిని అందించే కార్యక్రమాన్ని చేపట్టారు.

అంబేద్కర్‌నగర్‌లోని మేకల భిక్షమయ్య ఫంక్షన్ హాల్ సమీపంలో ట్యాంకర్ ద్వారా ప్రజలకు ఉచితంగా నీటిని సరఫరా చేశారు. దీంతో మూడు రోజులుగా నీటి కోసం ఇబ్బందులు పడుతున్న స్థానికులకు కొంత ఉపశమనం లభించింది. మహిళలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో నీటిని తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ తోట రామారావు మాట్లాడుతూ, ప్రజలకు కనీస అవసరమైన తాగునీటిని అందించడంలో ప్రభుత్వం, సంబంధిత అధికారులు విఫలమవుతున్నారని విమర్శించారు. మూడు రోజులుగా నీటి సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నప్పటికీ, ప్రత్యామ్నాయ నీటి సరఫరా కోసం తగిన చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు.

మిషన్ భగీరథ పైప్‌లైన్ మరమ్మతు పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి అంబేద్కర్‌నగర్‌తో పాటు నీటి సరఫరా నిలిచిపోయిన అన్ని ప్రాంతా లకు వెంటనే తాగునీటిని పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలకు తాగునీరు అందించడం ప్రభుత్వ కనీస బాధ్యత అని తోట రామారావు పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తినప్పుడు ప్రజలు ఇబ్బందులు పడకుండా మున్సిపల్ అధికారులు ముందస్తుగా ప్రత్యామ్నాయ నీటి సరఫరా ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేతి కృష్ణ, ఎ.కే. బాబా కృష్ణ నాయక్, నిరంజన్, లింగారెడ్డి, తోట రమేష్, వేల్పుల శ్రీనివాస్, చింటూ, కుమారి, సైదమ్మ, రమాదేవి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేల అరెస్టులకు నిరసన్నగా బీఆర్ఎస్
# ఖమ్మంలో భారీ నిరసన

ఖమ్మం, సెప్టెంబర్ 7(జనం ముచ్చట):
తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను అసెంబ్లీలోకి వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడాన్ని, వారిపై దురుసుగా వ్యవహరించడాన్ని, పలువురు శాసనసభ్యులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఖమ్మం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం భారీ నిరసన కార్యక్రమం, రాస్తారోకో నిర్వహించారు.అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పట్ల పోలీసుల వ్యవహారశైలికి నిరసనగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ముఖ్యంగా మహిళా శాసనసభ్యుల పట్ల పోలీసులు అనుచితంగా వ్యవహరించారంటూ బీఆర్ఎస్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ ఖమ్మం నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఖమర్, మాజీ కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్, బీరెడ్డి, నాగచంద్రారెడ్డి తదితరులు పాల్గొని మాట్లాడారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 420 హామీలు, ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన అనంతరం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం





విఫలమైందని విమర్శించారు. అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని వారు ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో జరుగుతున్న జాప్యాన్ని ఎండగడుతూ గత వారం రోజులుగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యలను, ప్రభుత్వ వైఫల్యాలను అసెంబ్లీ వేదికగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రశ్నిస్తారనే ఉద్దేశంతోనే వారిని అసెంబ్లీలోకి అడుగుపెట్టకుండా అడ్డుకున్నారని ఆరోపించారు.ప్రతిపక్ష శాసనసభ్యులు ప్రజల తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ప్రజాస్వామ్యంలో వారి హక్కు అని నాయకులు పేర్కొన్నారు. ప్రతిపక్షం అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత అధికార ప్రభుత్వంపై ఉంటుందని, అయితే ప్రజా సమస్యలకు సమాధానం చెప్పలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్ష గొంతును అణచివేసేందుకు ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రశ్నిస్తే సమాధానం చెప్పకుండా వ్యక్తిగత విమర్శలు, దూషణలకు దిగడం ముఖ్యమంత్రి స్థాయికి తగదని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలకు తమ అభిప్రాయాలను వ్యక్తం చేసే హక్కుతో పాటు ప్రజా సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించే హక్కు కూడా ఉంటుందని తెలిపారు. ఆ హక్కులను కాలరాయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు.అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ శాసనసభ్యులపై పోలీసులు వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని నాయకులు స్పష్టం చేశారు. ముఖ్యంగా మహిళా ఎమ్మెల్యేల పట్ల అనుచితంగా వ్యవహరించారనే ఆరోపణలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్టు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను వెంటనే విడుదల చేయాలని, ప్రజా సమస్యలపై ప్రతిపక్షం ప్రశ్నించే హక్కును ప్రభుత్వం గౌరవించాలని డిమాండ్ చేశారు. ప్రజల కోసం ప్రశ్నించే గొంతులను అణచివేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరు కోదని నాయకులు హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తమ పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈ భారీ నిరసన, రాస్తారోకో కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళీ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు షేక్ మక్బూల్, నాగండ్ల కోటి, కూరాకుల వల్లరాజు, పల్లా రోస్ లీనా, జ్యోతి రెడ్డి, కనకం భద్రయ్య, దేవభక్తిని కిషోర్, పగడాల నరేందర్, బోజెడ్ల రాంమోహన్, షేక్ షకీన, మాటేటి కిరణ్, మారంపుల వీరభద్రం, మహ్మద్ రఫీ, పలువురు నాయకులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు. నిరసన సందర్భం గా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేసిన నాయకులు, ప్రజాస్వామ్య హక్కు లను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. బీఆర్ ఎస్ ఎమ్మెల్యేల అరెస్టులను ఉపసం హరించుకుని, ప్రతి పక్ష సభ్యు లు అసెంబ్లీలో ప్రజా సమస్యలను స్వేచ్ఛగా ప్రస్తావిం చేందుకు అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ప్రభుత్వంపై యుద్ధం తప్పదు

**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ**

**త్వరలోలక్షలాది మంది వికలాంగులతో భారీ బహిరంగ సభ**

ఖమ్మం సెప్టెంబర్ 7, (జనం ముచ్చట):
వికలాంగుల సమస్యలు పరిష్కరించకుంటే ప్రభుత్వంతో యుద్ధం తప్పదని, తెలంగాణ ప్రభుత్వం వికలాంగుల పింఛన్ పెంపదలలో నిర్లక్ష్యం వహిస్తుందని ఏపీ ప్రభుత్వం వికలాంగుల పట్ల చూపిన చొరవ తెలంగాణ ప్రభుత్వం చూపటం లేదని వికలాంగుల పట్ల ఏపీ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధత తెలంగాణ ప్రభుత్వానికి లేదని ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు,వికలాంగుల ఆత్మబంధువు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు.
ఖమ్మం లోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో సోమవారం జరిగిన జాతీయ వికలాంగుల కార్యవర్గ సమావేశం రాంబాబు అధ్యక్షతన జరిగిన జాతీయ కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. వికలాంగుల పింఛన్ పెంచకుండా ఉంటే భవిష్యత్తులో పెద్ద ఉద్యమాలు నిర్మించి ప్రభుత్వ మెడలు వంచి వికలాంగులు పెంపుదల సాధిస్తామని వికలాంగుల కు ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. పెన్షన్ మీద ఆధారపడే ప్రతి ఒక్క వికలాంగులు పెన్షన్ దారులు మరో ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇప్పటివరకు పెంచుతారని వేచి చూశాము కానీ పెన్షన్ దారులను వంచిస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తాం అన్నారు.
మరో ఉద్యమానికి రంగం సిద్ధం చేస్తామని ప్రభుత్వంతో సమసిద్ధమని తెలుసుకోవడానికి త్వరలో పూర్తి కార్యక్రమం ప్రకటిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ వి హెచ్ పి ఎస్ కోర్ కమిటీ చైర్మన్ ఎల్ ఎల్ గోపాల్ రావు,కోర్ కమిటీ చైర్మన్ అంధ్ రాంబాబు, మారేడు పూడి రమేష్ బాబు ,జీవరత్నం ఖమ్మం జిల్లా అధ్యక్షులు సుజాత సూర్యవంశం జాతీయ అధ్యక్షురాలు, భవాని చౌదరిజాతీయ మహిళా అధ్యక్షురాలు, గద్దం కాసింతెలంగాణ జాతీయ ప్రధాన కార్యదర్శి , కర్ల విజయరావు జాతీయ కార్యదర్శి, కుమారిజాతీయ మహిళ నాయకులు (ఏపీ) కళ్ళ జంగయ్యతెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చిన్న సుబ్బయ్య అధ్యక్షులు డేవిడ్ రాజుఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లీశ్వరిఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, గాలి ముట్టి కిరణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ,రాళ్లపల్లి నరేందర్ వీకే నరసింహ, పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ పై కక్ష సాధింపు
## ఎఫ్ఐఆర్‌ను వెంటనే రద్దు చేయాలి

**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ**

ఖమ్మం సెప్టెంబర్ 7, (జనం ముచ్చట):
ప్రజల గొంతుకగా నిలిచిన రాహుల్ గాంధీ అణిచివేయాలని చూస్తే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదు. ఏఐసీసీ అగ్రనేత,రాహుల్ గాంధీ ఉత్తరాఖండ్‌లో నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను తీవ్రంగా నిరసిస్తూ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, ఖమ్మం అర్బన్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాగాండ్ల దీపక్ చౌదరి ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి భవన్ నుంచి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు కాంగ్రెస్ శ్రేణులు భారీ ర్యాలీగా తరలివెళ్లి నిరసన తెలిపారు. రాహుల్ గాంధీ పై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను మోదీ ప్రభుత్వం, బీజేపీ నాయకులు బేషరతుగా వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్, పువ్వాళ్ల దుర్గాప్రసాద్, బాలసాని లక్ష్మీనారాయణ, మాజీ ఎం ఎల్ సి ,కుమారి షాహెలా జావీద్, ఐ ఎన్ టి యు సి నగర అధ్యక్షులు నరేష్, మోహన్ నాయుడు నరాల, ఓ బి సి ఛైర్మన్ బాణాల లక్ష్మణ్,ఖమ్మం అర్బన్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కోసూరి ప్రసాదు, షేక్. ముజీబ్, పాలకుర్తి నాగేశ్వర రావు , కోనేటి నారాయణ, ఫరీద్ ఖాద్రి , ఐ. వెంకట్ రావు,గుడవర్తి శ్రీనివాస రావు పాల్గొన్నారు.